దాతల సహకారం అభినందనీయం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : దాతల సహాయ సహకారాలతో గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి (జీజీహెచ్) లోని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించవచ్చని ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా అన్నారు. రోగులకు మెరుగైన వైద్యం అందాలంటే ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ భాగస్వామ్యం కూడా తప్పనిసరన్నారు. శస్త్ర చికిత్సల సమయంలో వినియోగించే పరికరాలను, గుండె సంబంధిత సమస్యను నివారించేందుకు వినియోగించే పరికరాలను 1962లో వైద్య విద్య అభ్యసించిన వైద్యురాలు విజయలక్ష్మి సుమారు రూ.80లక్షల వ్యయంతో పరికరాలను జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ నీలం ప్రభావతికి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ పరికరాలను విజయలక్ష్మి అందజేయటం అభినందనీయమని, ఇదేవిధంగా దాతలు ముందుకు రావాలని కోరారు. మత్తు విభాగ వైద్యులు మహేష్, పరికరాలను అందజేసిన ప్రతినిధి బి.శ్రీనివాస్, పద్మనాభరావు తదితరులు ఉన్నారు.

విజ్ఞాన్స్ విద్యార్థికి పీహెచ్‌డీ

విశాలాంధ్ర-గుంటూరు : విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ విభాగానికి చెందిన పవన్‌కుమార్ రెడ్డి యేరువ అనే విద్యార్థికి విజ్ఞాన్స్ యూనివర్సిటీ గురువారం పీహెచ్‌డీ పట్టా అందజేసిందని యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కార్యాలయం తెలిపింది. 'సింథటిక్ యుటిలిటీ ఆఫ్ బీటా-నైట్రో స్టైరిన్ డెరైవ్డ్ ఎంబీహెచ్(బీటా-ఎన్ఎస్ ఎంబీహెచ్) అడక్ట్స్ టువర్డ్స్ ద కన్‌స్ట్రక్షన్ ఆఫ్ 1,3-ఇండేనీడయోన్ స్పైరోప్యారన్స్, పైరాజోలోనే స్పైరోప్యారన్స్, ట్రెట్రాహైడ్రో క్రోమేన్స్ అండ్ డైహైడ్రోనాఫ్తోఫ్యూరన్స్' అనే అంశంపై విద్యార్థి పరిశోధన చేశారని తెలిపింది. యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ షేక్ అన్వర్ గైడ్‌గా వ్యవహరించారని పేర్కొంది. విద్యార్థి తన పరిశోధనలో భాగంగా మొత్తం 3 ఎస్‌సీఐఈ పేపర్లు పబ్లిష్ చేశారని తెలియజేసింది. పీహెచ్‌డీ పట్టా పొందిన పవన్‌కుమార్ రెడ్డి యేరువను ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

మార్కెట్‌లోకి కొత్త మిరప విత్తనం

విశాలాంధ్ర-తాడికొండ : నూజివీడు సీడ్స్ వారు మార్కెట్లోకి ఎన్‌సీహెచ్ 6889 కొత్త మిరప హైబ్రిడ్ విత్తనాన్ని గురువారం ప్రవేశపెట్టారు. మండల పరిధిలోని ఫణిదం గ్రామంలో ఈ విత్తనాన్ని విడుదల చేశారు. గ్రామానికి చెందిన కర్నాటి శ్రీనివాసరావు పొలంలో దీనిని సాగు చేస్తున్నారు. నల్ల తామర తెగుళ్లను తట్టుకుని అధిక దిగుబడి సాధిస్తుందని తెలియజేస్తున్నారు. పెట్టుబడి తక్కువ ఎకరాకు 30 నుంచి 40 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. మిరప విత్తనంపై అవగాహన కల్పించారు. క్షేత్ర పర్యటన చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రోశయ్య, డాక్టర్ కరుణాకర్ బాబు, శివ నాగేశ్వరరావు, తుమ్మల శ్రీధర్, నూజివీడు సీడ్స్ ఏజీఎం ఎన్.శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

కంతేరులో ఫ్యామిలీ డాక్టర్ ప్రారంభం

విశాలాంధ్ర-తాడికొండ : ప్రభుత్వ ఆదేశాల మేరకు కంతేరు గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ వైద్యాన్ని వైసీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి గురువారం లాంచనంగా ప్రారంభించారు. పేదల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలియజేశారు. కార్పొరేట్ వైద్యానికి దీటుగా ఫ్యామిలీ డాక్టర్ విధానం కొనసాగుతుందని తెలిపారు. గ్రామ ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఈ తరహా వైద్యం అందుబాటులో లేదని అన్నారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక కొత్తపేట భగత్‌సింగ్ సెంటర్‌లో 6 మండలంలోని మండల అధ్యక్షులు సురేష్ కుమార్ జైన్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గురువారం ఏపీ లీగల్ సెల్ కన్వీనర్ జూపూడి రంగరాజు, గుంటూరు జిల్లా అధ్యక్షులు పాటిబండ్ల రామకృష్ణ, గుంటూరు ఈస్ట్ కన్వీనర్ డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్, ఈస్ట్ కో-కన్వీనర్ వనమా నరేంద్రలు ముఖ్య అతిథులుగా విచ్చేసి పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పోతురాజు వెంకట్, మైలా హరికృష్ణ, మలిశెట్టి పవన్, మోతే శేషగిరి, తల్లం మనోజ్ కుమార్, అమర మధు, బాబురావు, సుబ్రహ్మణ్యం, వాసు, సుధాకర్, రమణ కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపు రౌండ్ టేబుల్ సమావేశం

విశాలాంధ్ర-గుంటూరు : దళితులు, మైనారిటీలపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఈ నెల 11వ తేదిన జరిగే చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని 8న ఉదయం 10 గంటలకు గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో అన్ని రాజకీయ, దళిత, మైనారిటీ సంఘాల ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశంలో జరుగుతుందని డీహెచ్‌పీఎస్ జిల్లా నాయకులు కాబోతు ఈశ్వరరావు ఇన్సాఫ్ నాయకులు షేక్ నాగుల్ మీరావలి తెలిపారు. గురువారం మల్లయ్యలింగంభవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో దళితులు, మైనారిటీలు, వామపక్ష, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్రంకొండ సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ సహకారంతో ఉచిత వైద్య సేవలు

విశాలాంధ్ర-మంగళగిరి : నియోజకవర్గ ప్రజలకు వైద్య సేవలు అందించడంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తన సొంత నిధులతో ఎన్టీఆర్ ఆరోగ్య సంజీవిని, ఆరోగ్య కేంద్రాల ద్వారా నియోజకవర్గ ప్రజలకు ఉచితంత వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ వైద్య సేవలో భాగంగా గురువారం మంగళగిరి పట్టణంలోని టిడ్కో గృహాల వద్ద ఆరోగ్య రథం ఉంచి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. టిడ్కో గృహ సముదాయంలో సంజీవని ఆరోగ్యరథం ద్వారా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంకు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. జ్వరం,గొంతు నొప్పి, తామర, చర్మంపై మచ్చలు, కళ్ళు తిరగడం, కఫం, బీపీ, షుగర్ వంటి సమస్యలతో బాధపడుతున్నటువంటి 130 మందికి పైగా వైద్య బృందంచే అందరికీ పరీక్షలు చేసి సరిపడా మందులు ఉచితంగా పంపిణీ చేశారు. చికిత్సంగా వైద్యం పొందిన వారు మాట్లాడుతూ వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందచేస్తున్నందుకు నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు.

దళితుల భూములు ఎందుకు లాక్కున్నారు..?: ధూళిపాళ్ల

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఫ్యామిలీ డాక్టర్ పేరుతో భారీ ఎత్తున బహిరంగ సభ పెట్టి ప్రజలను మోసం చేస్తున్నారని మాజీ శాసనసభ్యులు, సంగం డైరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఆరోపించారు. దళితుల మీద, బడుగు బలహీన వర్గాల మీద ఎంతో ప్రేమ ఉన్నట్టు మాట్లాడే ముఖ్యమంత్రి జగన్ మరి ఆ దళితుల భూములను ఎందుకు లాక్కున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ధూళిపాళ్ళ మాట్లాడుతూ నాడు రాజశేఖర్ రెడ్డి హయాంలో నీటి సదుపాయం కల్పించిన 4వందల ఎకరాల భూములను కొడుకు ముఖ్యమంత్రి అయ్యాక ఎందుకు లాక్కున్నాడో చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. దళితుల పక్షాన మేమున్నామని ఎమ్మెల్యేగా గెలిచిన విడదల రజని... ఈరోజున ఆ దళితుల భూములను ముఖ్యమంత్రి బంధువులు, సన్నిహితులు నిలువు దోపిడీ చేస్తావుంటే ఎందుకు సహకారం అందిస్తున్నారని ప్రశ్నించారు..? దళితులను బెదిరించి 250 మంది రైతులకు చెందిన 416 ఎకరాల భూమి, 100 ఎకరాల పోరంబోకు భూములను మీరు బెదిరించి లాక్కొని ఎవరి చేతుల్లో పెట్టారో చెప్పాలని డిమాండ్ చేసారు. 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేయకుండా నామమాత్రంగా దళితుల భూములు ఎకరాకు 7 లక్షలు ఇచ్చి చేతులు దులుపుకొని లాక్కున్న మాట వాస్తవమా... కాదా... అని ప్రశ్నించారు. దళితుల భూముల్లో విలువైన బ్లాక్ పీర్ల్ గ్రానైట్ ఉందని రజని చెప్పారు. ఇవాళ ఆ భూములలో వేల కోట్ల రూపాయలు దోచుకుంటున్నారు. దళిత రైతులకు మాత్రం మెతుకులు విదిల్చినట్లు ఎకరాకు 7లక్షలు ఇస్తారా అని ప్రశ్నించారు. 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేస్తూ ఒక్కొక్క రైతు కుటుంబానికి కనీసం కోటి రూపాయలు నష్ట పరిహారం వచ్చేది... అలా చేయకుండా వేలకోట్ల సంపద నా చుట్టూ, నా బంధువుల చుట్టే ఉండాలనే స్వార్థపూరిత మనస్తత్వం జగన్ మోహన్ రెడ్డిదని విమర్శించారు. అదే విధంగా మురికిపుడి గ్రామంలో 135ఎకరాలు భూమి దళితులు తరాల తరబడి సాగు చేసుకుంటుంటే... దళితుల బడుగు బలహీన వర్గాలకు చెందిన భూములను అధికారాన్ని అడ్డం పెట్టుకొని అక్రమంగా ఎన్‌వోసీలను ఇచ్చి భూములను స్వాధీనం చేసుకున్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కుటుంబం మైనింగ్ దోపిడీకి సహకరించినందువల్లే రజనికి కానీ, మిగతా వారికి కానీ మంత్రి పదవులు, ఎమ్మెల్సీలు వచ్చాయనేది స్పష్టంగా కనిపిస్తుంది. భూదోపిడి చేసిన దళితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దాసరి రాజామాస్టారు, సుఖవాసి శ్రీనివాసరావు, దామచర్ల శ్రీనివాసరావు, రావిపాటి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ చరిత్ర తొలగింపు దుర్మార్గం

విశాలాంధ్ర-గుంటూరు : భారతదేశ స్వాతంత్రం కోసం నిరంతరం పోరాటం చేసి, దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు మహాత్మా గాంధీ చరిత్రను ఎన్‌సీఈఆర్‌టీ, సీబీఎస్‌ఈ టెక్స్ట్ బుక్స్‌లో తొలగించడం దుర్మార్గమని ఎన్ఎస్‌యూఐ నగర అధ్యక్షులు షేక్ కరీమ్ అన్నారు. బీజేపీ ప్రభుత్వ చర్యను నిరసిస్తూ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి, డీసీసీ అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు నేతృత్వంలో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో స్థానిక హిమని సెంటర్ వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద గురువారం పెద్దఎత్తున నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గుంటూరు లీగల్ సెల్ చైర్మన్ సుధీర్, చలమయ్య కాలేజ్ అధ్యక్షుడు మదన్, మహావీర్ కాలేజ్ అధ్యక్షుడు తిరుమలరావు, ఏసీ కాలేజ్ అధ్యక్షుడు సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ నోటిఫికేన్లు విడుదల చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న 2.30 లక్షల ఉద్యోగాలకు తక్షణమే నోటిఫికేషన్లు విడుదల చేయాలని నవ్యాంధ్ర విద్యార్థి, యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు ఎ.అయ్యస్వామి డిమాండ్ చేశారు. స్థానిక అరండల్‌పేటలోని జేఏసీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగాల భర్తీకై రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులతో లక్ష పోస్టు కార్డులు దశల వారీగా సీఎం జగన్‌మోహన్ రెడ్డికి పంపుతామని తెలిపారు. ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణకై చట్టం తీసుకురావాలని, విద్యా హక్కు చట్టం ప్రకారం 25 శాతం ఉచిత సీట్లు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర విద్యార్థి, యువజన జేఏసీ జిల్లా అధ్యక్షులు రాజేష్, నాయకులు భవానీ ప్రసాద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రేపు కేవీకే సంస్కృతి కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశం

విశాలాంధ్ర-గుంటూరు : స్థానిక అరండల్‌పేటలోని డాక్టర్ కొలచల వెంకట కృష్ణమూర్తి సంస్కృత కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశం ఈ నెల 8వ తేదీన ఉదయం 9 గంటలకు కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు కార్యక్రమ నిర్వహణ కమిటీ కన్వీనర్ కేఎస్ఎస్‌వీ ప్రసాద శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. 1958 సంవత్సరం నుంచి నేటి వరకు కళాశాలలో చదివి ఉన్నత స్థాయికి చేరి దేశ విదేశాల్లో స్థిరపడ్డ వారు, అదేవిధంగా విశ్రాంత జీవితం గడుపుతున్న పండితులు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. ఆచార్య బేతవోలు రామబ్రహ్మం ముఖ్యఅతిథిగా పాల్గొంటారని వారు రచించిన 800 పేజీల సంపూర్ణ సాహిత్య సంపుటి 'కొత్త గోదావరి' గ్రంథాన్ని ఆవిష్కరిస్తారని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా తమకు విద్య నేర్పిన గురువులందరినీ ప్రత్యేకంగా ఆహ్వానించి సత్కరించబోతున్నట్లు తెలిపారు. వివరాలకు 94935 01306 నంబర్‌లో సంప్రదించాలని అన్నారు.

వాల్మీకి సంఘ నాయకుల హౌస్ అరెస్ట్‌లు అప్రజాస్వామికం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: రాష్ట్ర వాల్మీకి సంఘ నాయకుల హౌస్ అరెస్ట్‌లు అప్రజాస్వామికం అని, దీనిని తీవ్రంగా ఖండిస్తూ భవిష్యత్ కార్యాచరణ చేపట్టి ఉద్యమిస్తామని వాల్మీకి జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముప్పాన వెంకటేశ్వర్లు తెలియజేశారు. గురువారం స్థానికంగా జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వస్తే వాల్మీకి బోయలను ఎస్టీలుగా గుర్తించి కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ఎస్టీ వచ్చేంత వరకు పోరాడతానని హామీనిచ్చి రాయలసీమలో మెజారిటీగా ఉన్న వాల్మీకి బోయల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 4 సంవత్సరాలు గడిచిన తర్వాత ఏకసభ్య కమిషన్ వేసి గత నెల 24న అసెంబ్లీలో తీర్మానం చేయటం మెజారిటీ ఓట్లు ఉన్న రాయలసీమ ప్రాంతానికి పరిమితం చేసి కోస్తా జిల్లాలను వదిలి వేయడం మోసగించడమే అవుతుందన్నారు. దీనిని వ్యతిరేకిస్తూ ఉద్యమాలు నిర్వహించి వాల్మీకి బోయలను చైతన్యవంతులుగా ఐక్యం చేసి మాకు జరిగిన అన్యాయంపై పోరాటం చేయాలని సీఎం క్యాంపు కార్యాలయం ముట్టడికి పిలుపునివ్వటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఇరపని హనుమంతరావు, ఎం.శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, కావలి హుస్సేన్‌రావు పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్తు, నమ్మకం



విశాలాంధ్ర-తెనాలి : జగనన్నే మా భవిష్యత్తు - మా నమ్మకం అనే కార్యక్రమాన్ని గురువారం గ్రామాలలో, వార్డులలో వైయస్ఆర్ సిపి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తెనాలి శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ ప్రజలకోసం నిరంతరం వైయస్ఆర్ సిపి పార్టీ కృషి చేస్తుందని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. ప్రజాసేవయే పరమావధిగా వార్డు సభ్యులు, గ్రామ సర్పంచులు, నాయకులు ఎక్కువ కృషి చేసి భవిష్యత్తులో తమ పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. బాలలకు పాఠశాలల్లో అనేక సౌకర్యాలు కల్పించారని, విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించారన్నారు. మహిళలకు, పేదప్రజలకు, చిరువ్యాపారులకు అనేక పథకాలను ఏర్పాటు చేశారని, ఆ పథకాలను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

రెండో రోజు పది పరీక్షలు ప్రశాంతం

విశాలాంధ్ర-దుగ్గిరాల : మండల కేంద్రమైన దుగ్గిరాలలో పదవ తరగతి పరీక్షలకు ఐదు సెంటర్లలో ఏర్పాటు చేయడం జరిగింది. గురువారం హిందీ పరీక్ష కూడా ప్రశాంతంగా ముగిసినదని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బి.భారతి, ఉపాధ్యాయులు ఉన్నం ప్రసాదరావు, పద్మ, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'మా నమ్మకం నువ్వే జగన్' పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతి ఎమ్మెల్యే ప్రజల సమస్యలు పరిష్కారం నిమిత్తం విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లటానికి శ్రీకారం చుట్టినట్టు ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా తెలిపారు. గురువారం ఎమ్మెల్యే ముస్తఫా కార్యాలయంలో తూర్పు నియోజకవర్గ కార్పొరేటర్లు, వార్డు ఇన్‌ఛార్జులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా 'మా నమ్మకం నువ్వే జగన్' పోస్టర్‌ను ఎమ్మెల్యే ముస్తఫా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గడిచిన నాలుగేళ్ళలో వైసీపీ ప్రభుత్వంలో సీఎం వైఎస్ జగన్ దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలను మన రాష్ట్రంలో అమలు చేస్తున్నారని స్పష్టంచేశారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి సంక్షేమ పథకాలు దోహదపడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు వైసీపీ మహిళా నాయకురాలు నూరి ఫాతిమా, కార్పొరేటర్లు కామిరెడ్డి రంగారెడ్డి, యర్రి ధనలక్ష్మి, వేముల జ్యోతి పద్మజ, ఆబీద్‌బాషా, షేక్.మీరావలి, ఖాజా మొహిద్దీన్ చిష్టి, యాట్ల రవి, దూపాటి వంశీబాబు, అజయ్‌కుమార్, సంకూరి శ్రీనివాసరావు, వైసీపీ సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి, యర్రి సాయి, రాచమంటి భాస్కరరావు, అయిశెట్టి శ్రీనివాసరావు, సత్యనారాయణ, నూర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యాన్ని పొందే హక్కును కల్పించుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండటానికి కావాల్సిన అవగాహన పొందే హక్కును కల్పించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.రత్నకుమార్ అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం జీజీహెచ్‌లోని మానసిక వైద్య విభాగం ఓపిలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో రోగులనుద్దేశించి ఆయన మాట్లాడారు. ఆరోగ్యకరమైన ఆహారం ప్రతి ఒక్కరు తీసుకోవాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనే బాధ్యత కలిగి ఉన్నప్పుడే ప్రతి పౌరుడు ఆరోగ్యాన్ని సాధించగలుగుతాడని ఆయన అన్నారు. తొలుత రోగులకు పండ్లను ఆయన అందచేశారు. ఈ కార్యక్రమంలో మానసిక వైద్య విభాగం ప్రొఫెసర్ డాక్టర్ కిరణ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సాయికిరణ్, మాజీ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కట్టా కాళిదాసు, జిల్లా విభిన్నవంతుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడి సువార్త పాల్గొన్నారు.

చుట్టుగుంటకు శరవేగంగా పనులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు నగరంలోని కీలక కూడళ్ళలో ఒకటైన చుట్టుగుంట జంక్షన్‌కు శరవేగంగా జరుగుతున్న పనులను ఎమ్మెల్యే మద్దాళి గిరి, జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు (లాలుపురం రాము)డిప్యూటీ మేయర్ షేక్ సజీల, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, స్థానిక కార్పొరేటర్ అడకా పద్మావతితో కలిసి ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల నాణ్యతలో రాజీ లేకుండా శరవేగంగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గుంటూరు సమగ్రాభివృద్ధి సాధనే తన సంకల్పమని, అందులో భాగంగానే నగరంలోని అన్ని ప్రధాన కూడళ్ళలో ప్రగతి పనులపై దృష్టి కేంద్రీకరించినట్లు చెప్పారు. ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ మాట్లాడుతూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్ని నందనవనంలా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని అన్నారు. అందుకు అనుగుణంగా నియోజకవర్గాన్ని ప్రగతిపథంలో పరుగులు పెట్టిస్తున్నట్లు చెప్పారు. తన నియోజకవర్గంలోని అత్యంత కీలకమైన ప్రాంతాలలో ఒకటైన చుట్టగుంటను అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.

నాదెండ్ల జన్మదినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-తెనాలి : మాజీ స్పీకర్, జనసేన పార్టీ నాయకులు నాదెండ్ల మనోహర్ జన్మదినోత్సవ వేడుకలను తెనాలి పట్టణ, నియోజకవర్గ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి తెనాలి, కొత్తపేటలోని నాదెండ్ల మనోహర్ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు, ప్రజలు, అభిమానులు విశేషంగా పాల్గొని పూలదండలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. గ్రామాలలో కూడా నాదెండ్ల మనోహర్ పుట్టినరోజు వేడుకలను నిర్వహించుకున్నారు. దేవాలయాలలో ఆయన జన్మదినోత్సవ సందర్భంగా అభిమానులు పూజలు నిర్వహించారు. పసుపులేటి గోవర్ధన్ ఆధ్వర్యంలో శ్రీచక్ర హాస్పటల్ వారి సహకారంతో ఉచిత మెడికల్ క్యాంపు తెనాలి, నందులపేటలో నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ తన పట్ల ప్రజలు అభిమానంతో సన్మాన సత్కారాలు చేయడం సంతోషదాయకంగా ఉందన్నారు. ఇదే రీతిలో ప్రజల కోసం తమ వంతు ఎళ్ళవేళలా కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, అభిమానులు విశేషంగా పాల్గొన్నారు.

రాయితీతో ఇంటి పన్నులు చెల్లించాలి

విశాలాంధ్ర-తెనాలి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ది.01-04-2023 నుండి ది.31-03-2024 సంవత్సరానికి గాను చెల్లించవలసిన ఇంటి పన్నులు ముందుగా ఏప్రిల్ నెలలో చెల్లించిన యెడల 5 శాతం రిబేటును మంజూరు చేశారని మున్సిపల్ కమీషనర్ యం.జశ్వంతరావు చెప్పారు. తెనాలి పట్టణ ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెనాలి పురపాలక సంఘ కార్యాలయంలో ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు పన్నులు చెల్లించకొనవచ్చునని చెప్పారు. ఆన్‌లైన్‌లో కూడా ఇంటిపన్నులు చెల్లించవచ్చునని తెలిపారు. పట్టణ ప్రజలు పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి తోడ్పడవలసినదిగా కోరారు.

ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదు

విశాలాంధ్ర-గుంటూరు : ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదని బీజేపీ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర సహ ఇన్‌చార్జ్ సునీల్ దేవధర్ అన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు పాటిబండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కార్యాలయంలో బీజేపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సునీల్ దేవదర్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగాన్ని స్క్రీన్ ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా జనసంఘ్ నుంచి పార్టీ కోసం పనిచేసిన సీనియర్ నాయకులు జూపూడి హైమవతి, వనమా పూర్ణచంద్రరావు, కోటా బ్రహ్మం, కోట వెంకటేశ్వర్లు, అన్న పూర్ణచంద్రరావు, కిడాంబి దేవరాజన్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిట్రా శివన్నారాయణ, జూపూడి రంగరాజు, చందు సాంబశివరావు, యడ్లపాటి స్వరూప రాణి, తోట రామకృష్ణ, శనక్కాయల ఉమాశంకర్, పల్లూరు జయప్రకాష్ నారాయణ, పాలపాటి రవికుమార్, కుమార్ గౌడ్, రాచుమల్లు భాస్కర్, అప్పిశెట్టి రంగా, ఈమని మాధవరెడ్డి, ఈదర శ్రీనివాసరెడ్డి, వనమా నరేంద్ర, ఆవుల నాగేంద్ర, టీవీ రావు, శ్రావణ కుమారి, మంత్రి సుగుణ, నాగమల్లేశ్వరి, రేణుకాదేవి, ఏలూరి లక్ష్మి, రమాదేవి, రావూరి లక్ష్మి, నాగుల్ మీరా, భాష, మైలా హరికృష్ణ, తుల్లిమిల్లి రామకృష్ణ, ప్రసాద్, తాడువాయి రామకృష్ణ, తోట శ్రీనివాసరావు, నారాయణ పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

నాలుగేళ్ల పాలన నిర్వీర్యం చేశారు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఫిరంగిపురం: ముఖ్యమంత్రి జగన్ నాలుగేళ్ళ పాలనను నిర్వీర్యం చేశారని తాడికొండ మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణకుమార్ మండిపడ్డారు. మండలంలోని గరుడాచల్‌పాలెంలో గురువారం ప్రారంభమైన సామాజిక చైతన్య న్యాయ పాదయాత్ర ప్రజలు ఘనంగా స్వాగతించారు. మండల టిడిపి అధ్యక్షులు మండవ నర్సింహారావు సారథ్యంలో సాగిన ఈ పాదయాత్ర గురించి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ జగన్ నాలుగేళ్ళ పాలనలో దళితులు, బలహీన వర్గాల అభివృద్ధిపై దెబ్బ తీశారన్నారు. ఆ వర్గాలపై హత్యలు, హత్యాచారాలు జరుగుతుంటే ప్రభుత్వం కనీసం పెదవి విప్పకపోవడం చోచనీయమన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో కొత్తపల్లి కోటేశ్వరావు, సంపతి నగేశ్వరావు, అప్పారావు, రత్నరాజు, సీతారామరాజు, రాము, శేషం శ్రీను, నాగరాజు, వెంకటేశ్వర్లు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

మా నమ్మకం నువ్వే జగన్.. కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-పొన్నూరు : రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ శుక్రవారం ప్రారంభించనున్న మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా పొన్నూరు మండలం వెల్లలూరులోని సర్పంచ్ గృహంలో గురువారం ఎమ్మెల్యే కిలారి రోశయ్య పార్టీ నాయకులతో పాటు గృహసారథుల అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు గృహ సారథులు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు అందరూ గ్రామంలోని ఇంటింటికి వెళ్లి నవరత్నాల పథకాలు వివరించాలని సూచించారు. గడపగడపకు వెళ్లి మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పొన్నూరు మండల జేఏసీ కన్వీనర్ భవనం వంశి రెడ్డి, సర్పంచ్ ఇక్కుర్తి మల్లికార్జునరావు, వైస్ ఎంపీపీ అంబటి వీరరాఘవమ్మ, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

ఫ్యామిలీ ఫిజిషియన్‌తో అందరికి ఆరోగ్యం

విశాలాంధ్ర-ఫిరంగిపురం: పేదల ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన ఖర్చు లేని ఖరీదైన వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యం జీవించాలని ఎంపిపి షేక్ షమెలా నర్గీస్ కోరారు. మండలంలోని నుదురుపాడు పిహెచ్‌సి ఆధ్వర్యంలో అమీనాబాదు గ్రామంలో ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ కార్యక్రమంపై అవగాహన సదస్సు గురువారం జరిగింది. ముఖ్య అతిథిగా ఆమె మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఎంతో మంది పేద ప్రజలకు ఈ ఫిజిషియన్ వైద్య సదుపాయం ఇంటి వద్దకే అవకాశం కల్పించడం చరిత్రాత్మకమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ సుపరిపాలన అందిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముఖ్యమంత్రి ప్రారంభించిన ఈ వైద్య సదుపాయలు గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత చేరువుగా చేర్చారని కొనియాడారు. అనంతరం చిలకలూరిపేట లింగంగుంట్లలో ముఖ్యంత్రి సందేశాన్ని అందరూ చూసేవిధంగా తెరపై ప్రదర్శింపజేశారు. కార్యక్రమంలో నుదురుపాడు పిహెచ్‌సి వైద్యాధికారులు షేక్ ఫరీనాబేగం, సిహెచ్ యానీ గ్రేస్, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

సీబీఐ స్వయం ప్రతిపత్తితో పని చేసేలా చట్టం తేవాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఎవరి ఒత్తిళ్లకు లోను కాకుండా, స్వతంత్ర సంస్థగా, కార్యనిర్వాహక స్వయం ప్రతిపత్తితో సీబీఐ పని చేసేలా కేంద్ర ప్రభుత్వం ఒక కొత్త చట్టం తీసుకురావాలని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి కోరారు. గురువారం స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అంటూ ఒకప్పుడు పరువు పోగొట్టుకున్న సీబీఐని ఇప్పటికీ అధికార పక్షాల నమ్మిన బంటుగా ప్రజా బాహుళ్యం ఇప్పటికీ భావిస్తుందని అన్నారు. సీబీఐ పనితీరు ఎప్పటికప్పుడు పెను విమర్శల పాలవుతుందని విమర్శించారు. రాజకీయ రాగద్వేషాలకు అతీతంగా అక్రమార్కులకు అండ దండలు వేయడంలో సీబీఐ సంస్థ విశ్వసనీయత పాతాళపు లోతులకు చేరిందని ఆవేదన వ్యక్తంచేశారు. సీబీఐ పట్ల విశ్వసనీయతను పెంచడానికి నిర్దిష్టమైన చర్యలు అవసరమని, వజ్రోత్సవ కార్యక్రమంలో అధికారులకు ప్రధాని మోదీ చేసిన మార్గ నిర్దేశనానికి, పల్లించిన ఆదర్శాలకు విలువ, సార్థకత చేకూరుతాయని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తున్నట్లు కొండా శివరామిరెడ్డి తెలిపారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-తెనాలి : నాదెండ్ల మనోహర్ జన్మదినం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం సంతోషమని శ్రీచక్ర సూపర్ స్పెషాలిటీ వైద్యశాల చైర్మన్, ఆర్థో వైద్య నిపుణులు కమ్మేల హరీష్ అన్నారు. జనసేన పార్టీ రాష్ట్ర రాజకీయాల వ్యవరాల చైర్మన్ నాదెండ్ల మనోహర్ జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీచక్ర సూపర్ స్పెషాలిటీ వైద్యశాలల ఆధ్వర్యంలో గురువారం నందులపేటలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైద్యశాల పీఆర్వో నరేంద్ర, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

R.V.R.R. COLLEGE OF EDUCATION
(Non Minority) J.K.C. College Road, GUNTUR-522006, A.P.

Admission Notification for B.Ed. Category-B Seats and Spot Admissions

Applications are invited from eligible candidates seeking admission into Two year **B.Ed.Course 2022-24 under Category-B (Management Quota) and Spot admissions**. The candidates with Original certificates and Xerox copies may approach the undersigned. Filled-in application along with all Original certificates and Xerox copies shall be submitted in the college office on or before **10-04-2023.**
No. of seats in M.Q (Cat-B) – 37 Seats out of 150 intake.
No. of seats under Spot admissions – 115 unfilled seats out of 128 Convener quota seats.
Website: www.rvrrced.org, E-mail: rvrrce@rediffmail.com, Phone: 0863-2350496

Date : 07-04-2023
Place : Guntur
GADDE MANGAIAH, Secretary & Correspondent

A.L. College of Education, Guntur (Co-Education)
(Recognized by NCTE and Affiliated to ANU, Guntur. A.P.)
Lodge Centre Guntur - 522002, Ph: 0863-2231319

B.Ed., Spot Admission Notification - Category A Seats

Applications are invited from eligible candidates for the academic year **2022-2023** spot Admission (Category **"A"** leftover seats). B.Ed., Application forms are available from College Office. Last date of Submission of applications is **10-04-2023**. Selection will be made as per the **APSCHE** guidelines.

Guntur
Date: 07-04-2023
Dr. M. Esther Suneela, Principal

HINDU COLLEGE OF EDUCATION
(Non Minority) Hindu College High School Premises
Opp: Sri Venkateswara Vignana Mandiram, Guntur-522003

B.Ed. Admissions Notification for "B" Category seats (Management Quota) and Spot Admissions

Applications are invited from Graduates and eligible candidates of Ed.CET–2022 seeking admissions in **Two year B.Ed. Course 2022-24**. Applications can be downloaded from College Website or obtain in person from College office.
Filled in applications along with original certificates and Xerox copies shall be submitted in the College office on or before 10th April 2023.

No. of Seats in Management Quota - 12 out of 50 intake
www.hinducollegeedu.com email:hinducollegeofeducation2007@gmail.com
Ph : 0863 – 2221414 Cell : 9985992656, 9866534218, 9848858907

Date : 07-04-2023
Place : Guntur.
C. VenkataRamaiah, Secretary & Correspondent

CHANGE OF NAME
I, **DORAPANEEDI MOUNIKA** (Old Name) W/o. **DORAPANEEDI MANOJ CHAKRAVARTHI**, R/o. Flat No.403, Sri Satya Surya Sai Homes, 7/1 Chandramouli Nagar, Oxford High School, Guntur - 522007, Guntur District, Andhra Pradesh, have changed my name to **DORAPANEEDI MOUNIKA CHAKRAVARTHI**. Hereafter my name is known as **DORAPANEEDI MOUNIKA CHAKRAVARTHI.**

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర-దుర్గి : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని కళాజాత బృందం పేర్కొంది. గురువారం దుర్గి బస్టాండ్, జంగాలకాలనీ ప్రాంతాల్లో 'లోకల్ టు గ్లోబల్'అనే అంతర్జాతీయ కార్యక్రమం ద్వారా టీడీహెచ్ అనే జర్మనీ అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ, ఆర్ఎల్‌హెచ్‌పీ మైసూర్ వారి తోడ్పాటుతో ప్రముఖ స్వచ్ఛంద సేవాసంస్థ హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ వారి సహకారంతో పర్యావరణ పరిరక్షణ గురించి ప్రజలకు కళాజాత బృందం వారు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాజాత బృందం సభ్యులు వివిధ పర్యావరణ పరిరక్షణ కథలు, పాటలు, నాట్యరూపేనా ప్రజలకు అర్థమయ్యేలా సరళమైన భాషలో ఆలోచనాత్మకంగా అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణ కోసం చెట్లు పెంచిలి, చెట్లను నరకకూడదు, నీటిని అవసరం మేరకే వాడుకోవాలి, ప్లాస్టిక్‌ను నిషేధించాలని కళాజాతర బృదం సభ్యుడు ఎం. కనకప్రసాద్ కళాజాతర బృందం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టెర్రిడస్ హూమ్స్ సంస్థ ప్రతినిధి గోడే ప్రసాద్, హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ ఆనంద్ బెంజిమెన్, సంస్థ మాచర్ల కస్టర్ కో-ఆర్డినేటర్ కోట యెహాన్, ఎన్. శైలజ, వివి నాగలక్ష్మి, సీహెచ్ జోత్స్న, ఎం.శ్రీనివాసరావు, ఎం.దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రం వద్ద అధ్వానంగా చెత్తాచెదారం

విశాలాంధ్ర-శావల్యాపురం: మండల కేంద్రం శావల్యాపురం గ్రామంలోని జడ్పీ పాఠశాల ప్రదాన ద్వారం వద్ద చెత్తా చెదారంతో అధ్వానంగా తయారైందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. జడ్పీ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు నిర్వహిస్తుండటంతో మండలంలోని ఐదు జడ్పీ పాఠశాల విద్యార్థులు పరిక్షలు రాయడానికి కేంద్రానికి వస్తుండటంతో ప్రధాన ద్వారం వద్ద ఉన్న చెత్తాచెదారం వల్ల దుర్గంధం వెదజల్లడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారు. అక్కడ పరిస్థితిని చూసి ఇది పాఠశాలా.. డంపింగ్ యార్డా అని మాట్లాడుకోవడం చర్చనీయాంశం. వెంటనే ఈ సమస్యపై అధికారులు దృష్టి సారించి పరిష్కరించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

సాగర్ జలాశాయంలో మృతదేహం లభ్యం

విశాలాంధ్ర-విజయపురిసౌత్: స్థానిక కృష్ణవేణి పుష్కరఘాట్ వద్ద కృష్ణా జలాశయంలో గుర్తు తెలియని యువకుడి మృతదేహం గురువారం లభ్యమైంది. సమాచారం అందుకున్న విజయపురిసౌత్ ఎస్ఐ పి.అనిల్ కుమార్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి శరీరంపై జపమాల, కట్ డ్రాయర్ ఉన్నాయి. నది ఒడ్డున పింక్ కలర్ షర్ట్,నలుపు రంగు ప్యాంట్, కాఫీ కలర్ టోపి, చెప్పులు ఉన్నాయి. మృతుడు సాగరమాత దేవాలయానికి మొక్కుబడి చెల్లించుకునేందుకు వచ్చి స్నానం చేసేందుకు కృష్ణానదిలో దిగి ప్రమాదవశాత్తు మృతి చెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. మృతుడి వయస్సు సుమారు 35 ఏళ్ళు ఉంటుంది. ఎస్ఐ అనిల్ కుమార్ రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా చెన్నకేశవ స్వామి కళ్యాణం

విశాలాంధ్ర-రెంటచింతల: మండలంలోని రెంటాలలో బుధవారం రాత్రి చెన్నకేశవ స్వామి ఆలయ ఉత్సవం కనులపండువగా చేశారు. లక్ష్మీ చెన్నకేశవ శ్రీదేవి భూదేవి దేవతా మూర్తులకు భక్తుల సమక్షంలో వైభవంగా కళ్యాణం చేపట్టారు. ఉదయాన్నే ప్రత్యేక పూజలు చేశారు. వేలాది మందికి అన్నదానం చేశారు. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం ఎమ్మెల్యే పిన్నెల్లికి ఘన స్వాగతం పలికారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని అందంగా తీర్చిదిద్దారు.

విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేత

విశాలాంధ్ర-పెదకూరపాడు : మాగలూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐ మాగులూరి భాను ప్రకాష్ సహకారంతో పెదకూరపాడు మండలం కన్నెగండ్ల లగడపాడు గ్రామాలలో గల ఎలిమెంటరీ స్కూల్స్‌లో 50 మంది విద్యార్థినీ, విద్యార్థులకు గురువారం జామెంట్రీ, ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్స్, నోటు పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కన్నెగండ్ల గ్రామానికి చెందిన పోరంపల్లి వెంకటరామయ్య, ప్రధానోపాధ్యాయులు ప్రసాదు, ఫీల్డ్ అసిస్టెంట్ కె.శ్రీనివాస్, ఫౌండేషన్ సభ్యులు కృష్ణారావు, కిరణ్ కుంచపల్లి, బండారుపల్లి సిద్దయ్య, చంద్రశేఖర్, లగడపాటి స్కూల్ ప్రధానోపాధ్యాయులు వరలక్ష్మి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

30 లోపు ట్యాక్స్ చెల్లించండి

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు పురపాలక సంఘం పరిధిలోని ఇంటి పన్ను, వ్యాపార సముదాయ పన్ను, నీటి కుళాయిలు పన్ను, ఖాళీ స్థలాల పన్నులు ఈ నెల 30వ తేదీ లోపు చెల్లించిన వారికి 5శాతం శాతం పన్ను రాయితీ ఇవ్వబడునని పొన్నూరు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎన్.రాధ గురువారం తెలిపారు. దీర్ఘకాలంగా ఉన్న పెండింగ్ పన్నులు కార్యాలయంలో కానీ, పురసేవ కేంద్రాల నుంచి గానీ, మీసేవ కేంద్రాలలో గానీ చెల్లించాలని సూచించారు. సకాలంలో పన్నులు చెల్లించి పురపాలక సంఘం అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఆమె కోరారు.

గాలికుంటు వ్యాధి రాకుండా టీకాలు వేయించండి

విశాలాంధ్ర-పొన్నూరు: పొన్నూరు కాకుమాను మండలాల పరిధిలోని పశు పోషకులు తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి రాకుండా నివారించేందుకు టీకాలు వేయించాలని పొన్నూరు పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కోటేశ్వరరావు అన్నారు. స్థానిక కట్టెంపూడి, ములుకుదురు గ్రామాలతో పాటు కాకుమాను మండలం అప్పాపురం, గ్రామాలలోని పశువులకు పశు వైద్య సిబ్బంది గాలికుంటు టీకాలను వేశారు. పశువులను ఎండ ప్రాంతంలో ఉంచరాదని చల్లని ప్రాంతాల వాటిని కట్టివేయాలని సూచించారు. దొమ్మరోగం తదితర వ్యాధులు సోకకుండా పశువులను జాగ్రత్తగా సంరక్షించాలని సూచించారు. సిబ్బంది రైతులకు సూచించారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న కోసం ఎంత దూరమైన వెళ్తాం

విశాలాంధ్ర-ఫిరంగిపురం: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి చిలకలూరిపేట లింగంగుంట్లలో జరిగిన ఫ్యామిలీ ఫిజిషియన్ హెల్త్ కాన్సెప్ట్ ప్రారంభోత్సవ సభకు ఫిరంగిపురం మండలంలోని వివిధ గ్రామాల నుంచి వేలాది మంది డ్వాక్రా సంఘాల సభ్యులు, యానిమేటర్లు, వైఎస్సార్ ఐకెపి కార్యాలయ సిబ్బంది గురువారం వివిధ వాహనాల్లో ఏపీఎం సుజాత సారథ్యంలో తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా ఓ యానిమేటరు సౌజన్య మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలకు పెద్ద మొత్తంలో రుణాలు అందించి పైగా రుణ మాఫీ చేస్తున్న ముఖ్యమంత్రి జగనన్న కోసం ఎంత దూరమైనా వెళ్తామని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

బీజేపీ హటావో... దేశ్ కో బచావో: మారుతి

విశాలాంధ్ర-దాచేపల్లి : ఈ నెల 14వ తేదీ నుంచి 30వ తేదీ వరకు బీజేపీ హటావో దేశ్ కో బచావో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎ.మారుతి వరప్రసాద్ అన్నారు. గురువారం నారాయణపురంలోని మందపాటి నాగిరెడ్డి కమ్యూనిటీ హాలులో గురుజాల మాచర్ల నియోజకవర్గల కమిటీ సమావేశం మేకపోతుల శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మారుతి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తుందన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్నారని, ఈడీ, సీబీఐని ఉపయోగించి ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లధనం తీసుకొచ్చి ప్రజలకు పంచుతామని సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నేటికీ ఆ హామీలు నెరవేర్చలేదని అన్నారు. పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి పేద ప్రజల నడ్డివిరిచారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో జగన్‌మోహన్ రెడ్డి పోర్టులు, విశాఖ స్టీల్ ప్రైవేటుపరం చేస్తున్నా చోద్యం చూస్తున్నారన్నారు. పల్నాడు ప్రాంతంలో సిమెంట్ పరిశ్రమలు పెట్టాలన్నారు. వరికపూడిసెల ప్రాజెక్టు నిధులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, మందపాటి రమణారెడ్డి, కోమెరా వెంకట్రావు, పి.బాబురావు, చారి, ఏ.పిచ్చయ్య, రంగనాయకులు, దేవుండ్ల శ్రీను, బాబురావు, ఎల్.శాంతి, బుర్రి కృష్ణారెడ్డి, వేముల వెంకట్ రెడ్డి, తెలనాకుల సత్యనారాయణ, ఎడ్ల భాస్కర్, షేక్ గాలిషా తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలకు సిద్ధం కావాలి: కాసా రాంబాబు

విశాలాంధ్ర-నరసరావుపేట: పట్టణ సీపీఐ కార్యవర్గ సమావేశం సీపీఐ కార్యాలయంలో గురువారం జరిగింది. సమావేశానికి ఉప్పలపాటి రంగయ్య అధ్యక్షత వహించారు. ఆ పార్టీ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా కార్మిక వ్యతిరేక విధానాల పైన సీపీఐ శ్రేణులు పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఏప్రిల్ 14వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జరిగే వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలని అన్నారు. పట్నంలో ఉన్న 1504 టిట్కో ఇల్లుని లబ్ధిదారులకు కేటాయించాలని, జగనన్న కాలనీల ఇల్లు లబ్ధిదారులకు రూ.5 లక్షలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ అధికారం వచ్చిన తర్వాత విశాఖ స్టీల్ ప్లాంట్‌తో పాటు ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్‌లో బ్యాంకులు, ఓడరేవులు, విమానాలు హైవేలు ప్రభుత్వం మొత్తాన్ని బడా పారిశ్రామిక వేత్తలకు అప్పచెప్పటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రచారయాత్రలో ప్రజలందరూ పాల్గొని భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, సీపీఐ నాయకులు కోయ శీను, గుండాల హర్ష, నాగేశ్వరావు, రామకోటి, దుర్గారావు, రోసియా, పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జెండాల ఆవిష్కరణ

విశాలాంధ్ర-వినుకొండ: బీజేపీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వినుకొండ నియోజకవర్గం ఇంచార్జ్ యార్లగడ్డ లెనిన్ కుమార్ ఆధ్వర్యంలో ఉదయం వారి వారి గృహాలపై బిజెపి జెండాలను ఆవిష్కరించారు. అనంతరం 9:30 గంటలకు పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి భారత ప్రధాని నరేంద్ర మోడీ యొక్క ఉపన్యాసం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా బిజెపి అధ్యక్షులు సుధాకర్ బాబు నాయకత్వంలో నరసరావుపేట రోడ్డులోని ఎస్ఎస్పీ కాలనీలో వాల్ పెయింట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మళ్లీ మోదీ ఈ దేశానికి ప్రధాన కావాలని పార్టీ సింబల్‌ను గోడ పై వేశారు. అనంతరం జిల్లా బిజెపి నాయకులు సుధాకర్ బాబు మాట్లాడుతూ పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సోము వీర్రాజు ఆదేశానుసారం పల్నాడు జిల్లాలో సత్తెనపల్లి, నర్సరావుపేట పట్టణాల్లో ముగించుకుని వినుకొండ వచ్చామని పేర్కొన్నారు. వినుకొండలో కూడా పార్టీ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా బిజెపి ఉద్యమ కమిటీ సభ్యులు మేడం రమేష్, జిల్లా కిసాన్ మూర్చ కార్యదర్శి ఎండ్లూరి వీరయ్య, శావల్యాపురం మండల బిజెపి అధ్యక్షుడు శివాజీ వెంకయ్య, కార్యదర్శి పూలేటి పేరయ్య, వినుకొండ పట్టణ బిజెపి అధ్యక్షులు నల్లూరు వీరరాఘవులు, దేసులక్ష్మీనారాయణ, గంటారావు, బీజేవైఎం నాయకుడు నార్పిటి మహేష్, గోనుగుంట తులసి బాబు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ ఇబ్రహీం సేవలు అనిర్వచనీయం

విశాలాంధ్ర-శావల్యాపురం: ఆరోగ్యమే మహాభాగ్యం, అలాంటి ఆరోగ్యానికి సుస్తీ చేస్తే ఆసుపత్రికి వెళతాం. అక్కడ వైద్యుడు రోగిని ఆప్యాయంగా పలకరించి ఆరోగ్యంపై ఆరా తీసి, రోగికి వైద్యం చేసి, రోగి అనారోగ్యంతో బాధపడుతుంటే ఏం కాదు తొందరగా కోలుకుంటారు మీరు అని మనో ధైర్యం కల్పించే వ్యక్తి డాక్టర్ సయ్యద్ ఇబ్రహీం. మండలంలో అయన సేవలు అనిర్వచనీయం, అనితర సాధ్యం. గురువారం చిలకలూరిపేట మండలం లింగంగుంట గ్రామంలో నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ బహిరంగ సభలో పల్నాడు జిల్లాలోనే ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ని శావల్యాపురం మండలంలాన్ని మొదటి స్థానంలో నిలపడమే కాక మండల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ అత్యున్నత సేవలు అందించిన డాక్టర్ సయ్యద్ ఇబ్రహీంని సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎంపిపి ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్, సిబ్బంది, మండల స్థాయి అధికారులు, ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

కాలినడక వంతెనకు శంకుస్థాపన

విశాలాంధ్ర-దుగ్గిరాల : ఎమ్మెల్యే ఆర్కే చొరవతో దుగ్గిరాల సుగాలి కాలనీ దగ్గర, మంచికలపూడి వద్ద బంకింగ్ హామ్ కెనాల్‌పై ఫుట్ బ్రిడ్జిల నిర్మాణానికి సీసీఎల్ యాజమాన్యం ముందుకు వచ్చింది. మండల కేంద్రమైన దుగ్గిరాలలో గురువారం మంచికలపూడి, దుగ్గిరాల సుగాలి కాలనీ వద్ద కాంటినెంటల్ కాఫీ లిమిటెడ్ వారి సౌజన్యంతో రూ.60 లక్షల వ్యయంతో నిర్మించతలపెట్టిన ఫుట్ బ్రిడ్జిల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, సీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ చల్లా రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్యే ఆర్కే ఫుట్ బ్రిడ్జిల నిర్మాణం కోసం శాస్త్రోక్తంగా శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ ఇరిగేషన్ ఉన్నతాధికారుల నుంచి బ్రిడ్జి నిర్మాణాల కోసం అనుమతులు పొందడం జరిగిందని, సుమారు రూ.60 లక్షల వ్యయంతో ఎంతో గొప్ప మనసుతో సీసీఎల్ యాజమాన్యం ముందుకు రావడం అభినందించదగిన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దానబోయిన సంతోష రూపం వాణి, జడ్పీటీసీ సభ్యులు మేకతోటి అరుణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

చేతి పంపులను మరమ్మతులు చేయించాలి

విశాలాంధ్ర-శావల్యాపురం: ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వం రూ.వేలల్లో ఖర్చుచేసి గ్రామాలలో వేయించిన చేతి పంపులు వృథాగా మారాయి. కొన్ని నిరుపయోగంగా ఉంటే, మరికొన్ని మరమ్మతులు చేయిస్తే అందుబాటులోకి వస్తాయి. ప్రజలు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. మండలంలోని కారుమంచి గ్రామంలో ఉన్న ఎనిమిది చేతి పంపులు నిర్వహణ లోపంతో పాడైపోయినాయి. ఈ విషయాన్ని గ్రామస్తులు ఎన్నిసార్లు అధికారులు దృష్టికి వచ్చిన పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకుని రిపేరు ఉన్న చేతి పంపులను మరమ్మత్తులు చేయించి వేసవిలో దాహార్తిని తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జేడీ

విశాలాంధ్ర-శావల్యాపురం: మండల కేంద్రమైన శావల్యాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ స్కూల్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ చంద్రిక గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశి, పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు పరిశీలించారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని, ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా, పక్కాగా పరీక్షలు జరిపించాలని సిబ్బందికి సూచించారు.

చలివేంద్రాలు ప్రారంభం

విశాలాంధ్ర-తెనాలి : ఈ వేసవిలో పాదాచారుల దాహార్తిని తీర్చడం కోసం ఆంధ్రప్రదేశ్ నవచైతన్య బిసి సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు మేడిబోయిన గంగాయాదవ్ గురువారం స్థానిక స్టేషన్ రోడ్డులోని సాయిబాబా గుడిప్రక్కన మేడిబోయిన శేషయ్య జ్ఞాపకార్ధంగా చలివేంద్రం ప్రారంభించారు. గంగాయాదవ్ మాట్లాడుతూ గత 19 సంవత్సరాల నుండి వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి గురువారం మజ్జిగ పంపిణీ జరుగుతుందని, ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో దానబోయిన సురేష్, మల్లెంపల్లి భీష్మ పాములు, మేకల శ్రీనివాసరావు చిట్టిబొమ్మ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన నవమి కవి సమ్మేళనం



విశాలాంధ్ర-గుంటూరు : శ్రీ రామ నవమి సందర్భంగా కొరిటెపాడు వద్ద గల సాకేతపురంలోని సాకేత రామాలయంలో గుంటూరు జిల్లా రచయితల సంఘం, శ్రీ సీతా రామాంజనేయ సేవా సమితి ఆధ్వర్యంలో సాయంత్రం 6 గంటలకు కవి సమ్మేళనం నిర్వహించారు. జిల్లా రచయితల సంఘం ప్రధానకార్యదర్శి ఎస్.ఎం.సుభాని కవి సమ్మేళనం నిర్వహించగా, డాక్టర్ ఎం.లలిత కుమారి, ఈపూరి వెంకట రెడ్డి, గాదేపల్లి మల్లికార్జునుడు, నానా, చుండూరు శేషుమాంబ, తాటికొల పద్మావతి, యెక్కంటి పద్మావతి, పి.బలరాం, దారివేముల అనిల్ కుమార్, పి.దుర్గాదేవి పాల్గొని రామాయణంలోని అనుబంధాలపై, పలు అంశాలను స్పృతిస్తూ చక్కని కవితాగానం చేసారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు కాకి శ్రీనివాసరావు దంపతులు కవులను శాలువా, ప్రశంసాపత్రంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘసభ్యులు బుర్రి కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ధర్మశాస్త్ర అయ్యప్ప వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉత్తర నక్షత్రం (అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రం) సందర్భంగా బస్టాండ్ వెనుక కూరగాయల మార్కెట్ పక్కన ఉన్న అమ్మవారి గుడి ముందు అన్నదాన కార్యక్రమం జరిగింది. సొసైటీ వారు ప్రతి నెల ఉత్తర నక్షత్రం రోజు గుంటూరు నగరంలో ఏదో ఒక చోట అన్నదానం చేయడం జరుగుతుందని సొసైటీ సభ్యులు తెలిపారు.

కలెక్టర్‌ను అవమానపరచడం దళితులను కించపరచడమే : గోదా

విశాలాంధ్ర-రొంపిచర్ల: పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల గ్రామంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో డాక్టర్లందరితో కలసి ముఖ్యమంత్రి జగన్ ఫోటోలు దిగే కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్‌కు కనీసం వారితో పాటు కూర్చునే అవకాశం కల్పించకపోవడం సిగ్గుచేటని ఇది యావత్ దళిత జాతిని కించపరచడమేనని దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్ అన్నారు. గురువారం స్థానిక రొంపిచర్ల మండలం నల్లగార్లపాడులోని అంబేద్కర్ నగర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో రమేష్ కుమార్ మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిందని ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, మంత్రులు విడదల రజని, అంబటి రాంబాబు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో డాక్టర్లందరితో కలసి కుర్చీలలో కూర్చొని ముఖ్యమంత్రి జగన్, మంత్రి విడదల రజని ఫోటోలు దిగుతున్న సమయంలో కలెక్టర్ లోతేటి శివశంకర్‌కు కనీసం కుర్చీ వేసి కూర్చో పెట్టాలనే కనీస గౌరవాన్ని, జ్ఞానాన్ని మరిచి దళితుడు కాబట్టే వివక్షకు గురిచేసి అందరి పక్కన నిలబెట్టారని ఈ ఘటన యావత్ దళితులను అవమాన పరచడమేనని అన్నారు. తక్షణమే సిఎం జగన్, మంత్రి రజని కలెక్టర్‌కు బహిరంగ క్షమాపణలు చెప్పకపోతే ఉద్యమ కార్యచరణ చేస్తామని హెచ్చరించారు. బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గం ఎస్సీలకు రిజర్వు చేయడం చారిత్రాత్మక తప్పిదమని చేసిన వ్యాఖ్యలు ముఖ్యమంత్రి చేయించారేమోనని అనుమానంగా ఉందని జరిగిన ఆయా ఘటనలో దళితులను కించపరచినందున బహిరంగ క్షమాపణలు చెప్పకుంటే వారి దిష్టిబొమ్మలు దగ్ధం చేసి నిరసన తెలుపుతామని హెచ్చరించారు.

11న రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-వినుకొండ: గురువారం ఏనుగుపాలెం రోడ్ లోని ఆ కార్యాలయంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ సీతయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఈ నెల 11న వినుకొండలోని గోగినేని సాంబశివరావు కళ్యాణ మండపంలో వరికపూడి శెల ప్రాజెక్టు సాధన కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశాన్ని జయప్రదం చేసేందుకు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాన్ని చేపట్టాలని అఖిలపక్ష పార్టీల రైతు సంఘాల సమావేశం నిర్ణయించాలని తీర్మానం చేశారు. ఈ సమావేశంలో అఖిలభారత కిసాన్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు తోట ఆంజనేయులు మాట్లాడుతూ వరికిపూడి శెల ప్రాజెక్టు బొల్లాపల్లి మండలం దుర్గి మండలం వెల్దుర్తి మండలం పుల్లలచెరువు మండలం ప్రజల దీర్ఘకాలిక కోరికని గతంలో ఈ ప్రాజెక్టు కోసం ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టారని దాని ఫలితంగా గత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి, తర్వాత చంద్రబాబు, నాయుడు శంకుస్థాపన కూడా చేశారని ఇప్పటివరకు ఒక్క అడుగు కూడా ముందుకెళ్లటం లేదని పాలక వర్గాలపైన ప్రజలలో తీవ్రమైన వ్యతిరేకత కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే సుమారు 35 వేల ఎకరాలు సాగునీరు త్రాగునీరు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని కానీ ఇప్పటివరకు పాలకవర్గాలు ప్రాజెక్టు యొక్క సెంటిమెంట్‌ని అడ్డం పెట్టుకొని ప్రజా ప్రతినిధులు అయ్యారు తప్పితే ప్రాజెక్టు సాధించడంలో పూర్తిగా వైఫల్యం చెందారని ఈ నేపథ్యంలో వామపక్ష పార్టీలు ప్రతిపక్ష పార్టీలు ఐక్య కార్యాచరణ పేరుతో దీర్ఘకాల ప్రణాళికతో ప్రాజెక్టు సాధన కోసం ఒక పోరాట కార్యక్రమాన్ని రూపొందించడం కోసం ఈనెల 11న వామపక్ష పార్టీల ప్రతిపక్ష పార్టీల ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో వినుకొండలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేస్తుందని, దీనిని జయప్రదం చేయాలని ప్రజలకు నాయకులకు పిలుపునిచ్చారు. అదేవిధంగా 17వ తారీఖున విజయవాడలో జరిగే ప్రజా సంఘాల లిబ్రేషన్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరిగే ధర్నా కార్యక్రమంలో కార్మికులు రైతులు ప్రజల పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి ఎం సీతయ్య ఏఐసిసి టు యు అధ్యక్ష కార్యదర్శులు ఫిరోజ్, భాస్కర్ ప్రసాద్, గొల్లపల్లి. కోటేశ్వరావు, బుజ్జి, చెన్నకేశయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం ఆదేశాలతో ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమానికి వచ్చిన ముఖ్యమంత్రి దృష్టికి 5 గురు బాధితులు తమ అనారోగ్య సమస్యలు పరిష్కరించాలని కోరితూ, ఆర్థిక సహకారం, ఉపాధి అవకాశాలను కల్పించాలని వేడుకున్నారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వారిని తక్షణం ఆదుకోవాలని పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటిని ఆదేశించారు. సి.ఎం. ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ బాధితులను జిల్లా కలెక్టరేట్‌కు పిలిపించి మాట్లాడారు. బాధితులకు తక్షణ సాయంగా ఒక్కొక్కరికి 1 లక్ష రూపాయల చొప్పున 5 గురికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు బాధితులను కలెక్టరేట్‌కు పిలిపించి బాధితుల అనారోగ్య కారణాలు,పడుతున్న ఆర్థిక ఇబ్బందులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వారికి ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహకారం అందిస్తూనే అవసరమైన వైద్య సేవలు పొందేందుకు తగిన సహకారం అందిస్తామని కలెక్టర్ వెల్లడించారు. జిల్లా కలెక్టర్‌ను కలిసిన బాధితుల్లో కనపర్రు గ్రామానికి చెందిన తన్నీరు ఉమాదేవి తాత వెంకయ్య, ఏలూరుకు చెందిన పటాన్ మహబూబ్ సుభాని, చిలకలూరిపేట పట్టణం 18వ వార్డుకు చెందిన అనురాధ, వెంకటేష్ దంపతులకు, నరసరావు పేటకు చెందిన సమీన్ పర్వానాలకు, కుంభగిరి పేరెడ్డి లక్ష చొప్పున ఆర్థిక సాయం అందజేశారు.

సీపీఐ నూతన కార్యాలయం శంకుస్థాపన

విశాలాంధ్ర-దాచేపల్లి : పట్టణంలో సీపీఐ నూతన కార్యాలయం కీర్తిశేషులు కామ్రేడ్ కోలా సత్యనా రాయణ రెడ్డి భవన్ నిర్మాణానికి గురువారం సీపీఐ సీనియర్ నాయకులు తెలనాకుల సత్యనారాయణ శంకుస్థాపన చేశారు. గతంలో ఉన్న పార్టీ కార్యాలయం రోడ్డు విస్తరణలో కొంత భాగంగా తొలగించారు. మిగిలిన స్థలంలో పార్టీ కార్యాలయం నిర్మించడానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, ఏరియా కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, బుర్రి కృష్ణారెడ్డి, వేముల వెంకటరెడ్డి, యడ్ల భాస్కర్, ఎల్.శాంతి, షేక్ కాసుమల్లి, బద్రి, కె.వెంకటరావు, కోలా వెంకట్రెడ్డి, ఎం.సర్వయ్య, ప్రత్తిపాటి వెంకట నాగరాజు, వెంకటేశ్వర్లు, గంగారం వలి తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణంలోని బొల్లా బ్రహ్మనాయుడు కళ్యాణ మండపం నందు జగనన్నే మా భవిష్యత్ - మా నమ్మకం కార్యక్రమం పోస్టర్‌ను వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆవిష్కరించారు. అనంతరం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమం పై సచివాలయం కన్వీనర్లు, పార్టీ నాయకులకు తగిన సలహాలు సూచనలు చేశారు..

మే13న జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు మే 13 2023 నాడు మెగా జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించనున్నట్లుగా మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ మరియు వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ న్యాయమూర్తి ఏ తౌషిద్ హుస్సేన్ తెలిపారు. ఈ మెగా లోక్ అదాలత్ నందు రాజీ పడిన సివిల్ కేసులు క్రిమినల్ కేసులు చెక్ బౌన్స్ కేసులు వివాదాలు మనోవర్తి వివాదాలు బ్యాంకు వివాదాలు వివాహ సంబంధ వివాదాలు మరియు ప్రీ లిటిగేషన్ కేసులు వివాదాలు వివాహ సంబంధ వివాదాలు, రాజీ పడదగు భూమి వివాదాలు విద్యుత్ మరియు తాగునీటి సమస్యలు టెలిఫోన్ వివాదాలు మొదలగు కేసులను కక్షిదారులు రాజీమార్గంలో పరిష్కరించుకోవాలని న్యాయమూర్తి సూచించారు అలాగే వినుకొండ న్యాయస్థానం పరిధిలోని ఎవరైనా కక్షిదారులు కేసులు రాజీమార్గంలో పరిష్కరించుకోదలచినచో నేరుగా మండల న్యాయ సేవాధికార సంస్థ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవనము వినుకొండ నందు నేరుగా సంప్రదించవచ్చునని న్యాయమూర్తి తెలిపారు.

ఘనంగా నూకాలమ్మ తల్లి పండగ

విశాలాంధ్ర-విజయపురిసౌత్: నూకాలమ్మ తల్లి పండుగను విజయపురిసౌత్ లోని సాగర్ క్యాంపులో వేంచేసియున్న కనకదుర్గ అమ్మవారి ఆలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. భక్తులు మొక్కుబడులు చెల్లించుకునేందుకు ఆలయానికి భారీగా తరలివచ్చారు. ఆలయ ధర్మకర్త ఎరిపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఉదయం నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారిని చందన పట్టు నుంచి ఊరిలోని ఆలయానికి నృత్యాలు చేస్తూ తీసుకొని వచ్చారు. మత్యకారులు ప్రతి ఏడాది నూకాలమ్మ అమ్మవారి పండుగను వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది.

పది పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన ఎస్పీ

విశాలాంధ్ర-గుంటూరు : నగరంలోని యాదవ హైస్కూల్ పరీక్షా కేంద్రాన్ని గుంటూరు జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ గురువారం సందర్శిం చారు. అక్కడ ఏర్పాట్లను పరిశీలించి, పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు తెలియజేశారు. పరీక్షా కేంద్రంలో పరీక్ష జరుగుతున్న తీరును చీఫ్ సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పరీక్ష జరిగే కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, అవకతవకలు జరగకుండా పటిష్ఠమైన భద్రత చర్యలు చేపట్టామని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నామన్నారు. పరీక్షా కేంద్రాల దగ్గరలో జిరాక్స్/ప్రింటింగ్ సెంటర్లు ముగించివేసామని, పరీక్షా సమయంలో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా జరగడానికి పోలీస్ శాఖ తరపు నుంచి అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్షా కేంద్రం వద్ద ఎటు వంటి ఘటన జరిగిన వెంటనే డయల్ 100 లేదా జిల్లా పోలీస్ వాట్సాప్ 8688831568కు సమాచారం అందించాలని తెలిపారు. సీఐ సుబ్బారావు, స్పెషల్ బ్రాంచ్ సీఐ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఒరిజినల్ ఎస్ఎస్‌సి సర్టిఫికెట్ పోయినది

కర్రా బాల శౌరి, తండ్రి జక్రయ్య. ఆత్మకూరు గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా, నేను రెంటచింతల సెయింట్ జోసెఫ్స్ హై స్కూల్ కు ట్రాన్స్‌ఫర్ మీద వచ్చియున్నాను. రెంటచింతల బస్టాండ్ నుండి స్కూల్ కి వెళ్లే క్రమంలో మార్గమధ్యంలో ఎక్కడో నా ఒరిజినల్ ఎస్ఎస్‌సి సర్టిఫికెట్ పోయినది. ఎస్ఎస్‌సి రోల్ నెం 141795. కావున ఎవరికైనా దొరికిన యెడల 9642550124 నంబర్ కు తెలియపరచగలరు.

ప్రభుత్వాల వ్యత్యాసాలను తెలుసుకోవాలి

విశాలాంధ్ర-పర్చూరు: ప్రజలు గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి వ్యత్యాసాన్ని తెలుసుకోవాలని సచివాలయ మండల కన్వీనర్ ముప్పాళ్ళ రాఘవయ్య తెలిపారు. స్థానిక ఏఎంసీలో గురువారం 'జగనన్నే మా భవిష్యత్-మా నమ్మకం నువ్వే జగన్' గోడపత్రికను ఆవిష్కరించారు.ఈసందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతనంగా నియమించిన గృహసారధులు మరియు సచివాలయ కన్వీనర్ల సహకారంతో ప్రజలను కలిసి వారినుండి అభిప్రాయాలను తెలుసుకుంటారని తెలిపారు. ఈనెల 7 నుండి 20వ తేది వరకు కార్యక్రమం జరుగుతుందని, సారధులకు ప్రజల సహకారం అందించాలని కోరారు. మండల కన్వీనర్ కటారి అప్పారావు, మాజీ ఎంపిపి కోట హరిప్రసాద్, కోఆప్షన్ సభ్యులు హాలీవుడ్ కాలేషావలి, మల్లా శ్రీనివాసరావు ఇతరులు ఉన్నారు.

వృద్ధాశ్రమంలో ఉచిత కంటి పరీక్షలు

విశాలాంధ్ర-పర్చూరు: నూతలపాడు ఆశ్రయ వృద్ధాశ్రమంలో గురువారం కారంచేడు ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి సౌజన్యంతో సామాజిక నేత్ర పరీక్ష కార్యక్రమం నిర్వహించారు. 78 వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించి, 23 మందికి శుక్లాల సమస్యలు ఉన్నాయని గుర్తించారు. వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహిస్తామని ఆసుపత్రి ప్రతినిధి నాగరాజు తెలిపారు. వైద్యులు శ్రీనివాసరావు సేవలు అందించారు.

కృషి, పట్టుదలతోనే గెలుపు సాధ్యం

విశాలాంధ్ర-అద్దంకి : కృషి,పట్టుదల ఉంటేనే పోటీ పరీక్షల్లో గెలుపొందడం సాధ్యపడుతుందని కస్టమ్స్ ఇన్‌స్పెక్టర్ జి.కృష్ణాసాగర్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. స్థానిక కెఆర్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం పోటీ పరీక్షల్లో ఎలా విజయం సాధించాలో కెరియర్ గైడెన్స్ ఆధ్వర్యాన అవగాహనా సదస్సు జరి గింది. ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణాసాగర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యా ర్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే ఎంచుకున్న సబ్జెక్ట్‌లో ప్రావీణ్యత కలిగి ఉండటంతో పాటు నిరంతర సాధన ద్వారా విజయం సాధించవచ్చన్నారు. ప్రిన్సిపాల్ మోహనరావు పోటీ పరీక్షల్లో విజయ సాధనకు మెళకువలను తెలియజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్, అధ్యాపకులు అనిత, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

స్వామివారికి లక్ష తమలపాకులతో పూజ

విశాలాంధ్ర-అద్దంకి : ప్రసిద్ధి పుణ్యక్షేత్రం సింగరకొండ శ్రీప్రసన్నాంజనేయస్వామి వారికి గురువారం పౌర్ణమి సందర్భంగా ఆలయ పూజారులు లక్ష తమలపాకులతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేద పండితులు, అర్చకులు, ఉభయదాతలు వేదస్వస్తి మంగళ వాయిద్యాలతో ఆలయ ప్రదక్షణ, వినాయకస్వామికి సుబ్రహ్మణ్య స్వామికి జీవధ్వజ ఉష్ణవాహనానికి నారికేళ సమర్పణ తదుపరి గణపతి పూజ రుత్విక్వరుణ అనంతరం లక్ష తమలపాకుల పూజ నిర్వహించారు.

యాచకులకు ఆహార ప్యాకెట్లు పంపిణీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పట్టణంలోని ప్రధాన కూడలిలో భిక్షాటనచేస్తున్న పలువురిని గుర్తించి చెరువు జమ్ములపాలెంకు చెందిన జెసి.ఎస్.ఎం.ఎం అధ్యక్షులు జాన్ వెస్లీ గురువారం ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. పట్టణంలోని రథం బజార్, శివాలయం, రైల్వే స్టేషన్, సాయిబాబా గుడి పలు ప్రాంతాలలో భిక్షాటన చేస్తున్న వారికి ఆహారం ప్యాకెట్లు పంపిణీ చేసి మాట్లాడుతూ మా సంస్థ ద్వారా నిరుపేదలను ఆదుకోవడంతో పాటు సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు.

జిల్లాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్

విశాలాంధ్ర - జె.పంగులూరు : కొండమంజులూరు క్రికెట్ క్లబ్ ఆశీస్సులతో మే నెల 4వ తేదీ నుండి పంగులూరు మండలం, కొండమంజులూరు గ్రామంలో రెండు జిల్లాల స్థాయిలో టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ జరుగుతుందని నిర్వాహకులు నరేష్, సురేంద్ర గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి బహుమతిగా రూ. 35,116 షీల్డ్, రెండో బహుమతిగా రూ. 25,116 షీల్డ్, మూడో బహుమతిగా రూ. 15,116 షీల్డ్, నాలుగో బహుమతిగా రూ. 10,116 షీల్డ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి మ్యాచ్‌కు మాన్ ఆఫ్ ది మ్యాచ్ ఉంటుందని, మ్యాన్ ఆఫ్ సిరీస్‌కు రూ. 2,116 ఇస్తామన్నారు. వివరాలకు 8074296161, 8317618436 నెంబర్లను సంప్రదించాలని వారు కోరారు.

ఆశ్రమం నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర - మార్టూరు : అమ్మ ఆశ్రమం నూతన భవన నిర్మాణానికి కర్నూ ల్‌లో ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో చీఫ్ ఇంజనీర్‌గా పని చేస్తున్న షేక్ కబీర్ భాష అంబటిపూడి జడ్పీ హైస్కూల్లో స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న నూర్జహా దంపతులు కుమార్తె సూఫియాతో కలిపి స్థానిక కొనిదెన రోడ్డులో నూతన భవన నిర్మాణంలో ఉన్న అమ్మ ఆశ్రమానికి 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. వీలు పలుమార్లు విరాళాలు అందించి ఆశ్రమానికి అండగా నిలుస్తున్నందుకు ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలిపారు.

పట్టపగలు దుకాణంలో సామాగ్రి అపహరణ

విశాలాంధ్ర - భట్టిప్రోలు : రద్దీగా ఉండే మెయిన్‌రోడ్డులో పట్టపగలు మహిళలు షాపులోని సామాగ్రిని అపహరించుకుపోయిన సంఘటన మండల కేంద్రం భట్టిప్రోలులో చోటు చేసుకుంది. బాధితుడి వివరాల ప్రకారం భట్టిప్రోలు - అద్దేపల్లి మెయిన్‌రోడ్డులో గల అశ్విని ఫ్యాన్సీ అండ్ మెడికల్స్ షాపుకు గురువారం మధ్యాహ్నం సమయంలో ఓ ఆటో వచ్చి ఆగింది. ఆటోలో నుండి దిగిన ఇరువురు మహిళలు పలు సామాగ్రి కొనుగోలు చేసేందుకు వచ్చినట్లుగా ప్రవర్తిస్తూ షాపు యజమానికి అడ్డుగా నిలబడ్డారు. వెంటనే ఆటోలో ఉన్న ఇరువురు మహిళలు షాపు బయటకు ఉంచిన రూ. 5 వేలు విలువ గల సర్ఫు బస్తాలు, క్లీనింగ్ పౌడర్ డబ్బాలను ఆటోలోకి చేర్చి వెళ్ళిపోతుండడాన్ని గమనించిన యజమాని పెద్దగా కేకలు వేయడంతో షాపులో ఉన్న మహిళలు కూడా పరుగులు పెట్టారు. ఆటోలో సామాగ్రిని తరలించుకు పోగా పరుగులు పెట్టిన మహిళలను షాపు యజమాని స్థానికుల సాయంతో వెంబడించి పట్టుకుని పోలీసులకు అప్పగించాడు. స్థానిక స్టేషన్‌లో యజమాని ఫిర్యాదు చేశాడు. నిత్యం రద్దీగా ఉండే మెయిన్‌రోడ్డులో పట్టపగలు మహిళలు సామాగ్రి అపహరించుకుపోయారన్న విషయాన్ని తెలుసుకున్న భట్టిప్రోలులోని వ్యాపారస్తులు ఒక్కసారిగా ఉలికిపాటుకు గురయ్యారు. ఎస్ఐ అంబటి చంద్రశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వైద్యాధికారి బి మధు శంకర్ అన్నారు. మండలంలోని మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల శంకరాపురం గ్రామంలో డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ నందు గురువారం ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబిరం నిర్వహించారు.

కోన వాఖ్యలపై ఆగని నిరసనలు

- ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం
- క్షమాపణ చెప్పాలని దళిత నేతల డిమాండ్
- అంబేద్కర్ విగ్రహానికి టీడీపీ పాలాభిషేకం

నిరసన తెలుపుతున్న టీడీపీ నాయకులు

కోన దిష్టిబొమ్మ దహణం చేస్తున్న కృష్ణచైతన్య

నిరసన వ్యక్తం చేస్తున్న జనసేన నేత శివన్నారాయణ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి ఇటీవల బాపట్ల పార్లమెంటు నియోజకవర్గం దళితులు కేటాయించడం చరిత్రహీనతకు నిదర్శనమని పలికిన మాటలు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద దుమారం రేపింది. బాపట్ల జిల్లా ఆవిష్కరణ తొలి ఏడాది సంబరాలలో భాగంగా ది బాపట్ల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయం నందు ఫోరం బెటర్ బాపట్ల వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు కోన రఘుపతి ఎస్సీ రిజర్వేషన్ అయిన పార్లమెంటు నియోజకవర్గ అంశంపై దళితుల మనోభావాలు దెబ్బతినే విధంగా మాట్లాడటం తెలుగు దేశం పార్టీ శ్రేణులు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గురువారం స్థానిక సర్కిల్‌లో గల బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, కోన వ్యాఖ్యలకు వెనక్కి తీసుకుని తక్షణమే దళితులకు క్షమాపణ చెప్పాలని లేని ఎడల ఉద్యమ కార్యాచరణ చేపడతామని తెలుగు దేశం పార్టీ దళిత నాయకులు తానికొండ దయాబాబు పేర్కొన్నారు. అదేవిధంగా పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు పల్లం సరోజినీ మాట్లాడుతూ శాసనసభ్యులు కోన రఘుపతి దళితులకు క్షమాపణ చెప్పకపోతే న్యాయపరమైన చర్యలు చేపడతామని పిలుపునిచ్చారు. దళితుల ఓట్లతో గెలిచి దళితుల మనోభావాలను దెబ్బతీసే కోన రఘుపతి లాంటి వ్యక్తులను పార్టీలో నుండి సస్పెండ్ చేయాలని సరోజిని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ దళిత నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసనను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మందఎ నాటి ఆంద్రేయ, సలగల సురేష్, అడె వంశీ, పల్లం జీవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో కోన వ్యాఖ్యలపై ఆ పార్టీ నేతలు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. కోన క్షమాపణ చెప్పకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని, దళితుల మనోభావాలను కించపరిచే కోనా వైఖరికి తగిన బుద్ధి చెబుతామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

కోన వ్యాఖ్యలకు నిరసనగా స్థానిక రైల్వే స్టేషన్ వద్ద బిజెపి యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణచైతన్య కోన దిష్టిబొమ్మను దగ్ధం చేస్తుండగా స్పెషల్ బ్రాంచ్ సీఐ అళహరి శ్రీనివాస్ ఆయనను అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న బీజేపీ నేతలు, దళిత నాయకులు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఆందోళన చేయటంతో బైయిల్‌పై విడుదల చేశారు.

జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి నామన వెంకట శివన్నారాయణ ఎస్సీల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడిన ఎమ్మెల్యే కోన వైఖరిని ఖండిస్తున్న దళిత సంఘాలకు తమ మద్దతు ఉంటుందని ప్రకటించారు. అదేవిధంగా కోన వ్యాఖ్యలు అప్రజాస్వామికమని రాజ్యాంగాన్ని అవమానించిన కోన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోకపోతే జరగబోయే పరిణామాలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఆదిశేషు, సుజిత్ కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా ఈర్ల గంగమ్మ తిరునాళ్ల మహోత్సవం

విశాలాంధ్ర - బల్లికురవ : మండలంలో భక్తుల పాలిట కొంగు బంగారమై భాసిల్లుతున్న ఈర్ల గంగమ్మ వార్షిక తిరునాళ్ల మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఈర్ల కొండ వద్ద వేంచేసియున్న గంగమ్మ తల్లి ఆలయానికి ఘనమైన చరిత్ర ఉంది. మనుమసిద్ధి మహారాజు కొణిదెన సీమను పరిపాలించిన సమయంలో బల్లికురవ చరిత్రలో గంగమ్మ ఘనమైన కీర్తిని వివరించారు. ఆదే విధంగా ఆలయం వద్ద బొల్లావుల ప్రాముఖ్యతను కూడా ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఇక్కడ నుండే ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన స్టీల్ గ్రే గ్రానైట్ ఉత్పాదన కొనసాగుతుంది. కాలానుగుణంగా పలు ప్రముఖ గ్రానైట్ కంపెనీలు గంగమ్మ ఆలయం చుట్టూ క్వారీలు నిర్వహిస్తుంటారు. వీరందరి సహకారంతో గతంలో ఎన్నడూ లేనివిధంగా తెలుగుదేశం, వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో 10 విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేశారు. ఆలయ పరిసరాల్లో అన్నదాన కార్యక్రమాలు గురువారం ఉదయం నుండి రాత్రి వరకు కొనసాగింది. ఈర్ల గంగమ్మ ఆలయం మూలవిరాట్కు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుని అమ్మవారికి బంగారు నగలను సమర్పించడంతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా, చీరాల డిఎస్పి ఆధ్వర్యంలో, ముగ్గురు సీఐలు, 12 మంది ఎస్ఐలు, 130 మంది పోలీసు సిబ్బంది భద్రతా కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఎస్ఐ వేమన ప్రత్యేకంగా గస్తీ తిరుగుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు జరగకుండా ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ చూపారు.

డీలర్లకు సరుకు నేరుగా పంపిణీ చేయటం రద్దు చేయాలి

ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్యామ్యూల్

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : పౌరసరఫరా శాఖలో పైలెట్ ప్రాజెక్టులో భాగంగా బఫర్ గౌడన్ నుంచి నేరుగా సరుకును డీలర్లకు పంపిణీ చేసే విధానాన్ని రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శ్యామ్యూల్ తెలిపారు. ఈ మేరకు హమాలీ కూలీలతో కలిసి జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులుకు శామ్యూల్ వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ పౌరసరఫరా శాఖ కార్పొరేషన్ పరిధిలోని మండల స్టాకు పాయింట్లు నందు హమాలీ కూలీలు గత 36 సంవత్సరాలుగా లోడింగ్ అన్‌లోడింగ్ పనులు నిర్వహిసు ఈ పనినే నమ్ముకొని జీవనం సాగిస్తున్నారన్నారు. గతంలో అనేక ప్రభుత్వాలు వచ్చినప్పటికీ సివిల్ సప్లై కార్పొరేషన్ సిబ్బందిని మార్చలేదని పిడిఎస్ ద్వారా ప్రభుత్వాలకు ఆహార పదార్థాలను అందించేవారన్నారు. కానీ నేడు ఎవరో సలహాలతో మార్పులు చేసి కొత్త పద్దతిని తీసుకురావటం సరైన విధానం కాదన్నారు. కొత్త పద్దతితో ఇందులో పనిచేస్తున్న హమాలీ కార్మికుల జీవన భృతికి చాలా ఇబ్బందికరంగా మారుతుందన్నారు. ఇప్పటికే కాకినాడ శ్రీకాకుళంలో పైలెట్ ప్రాజెక్టు పథకం కింద ఈ రెండు చోట్ల సరుకులను నేరుగా పంపిణీ చేసే పక్రియను ప్రారంభించారన్నారు. రెండో విడతగా ఇతర జిల్లాలలో కూడా ప్రారంభించాలని ఆలోచన చేస్తున్నారని ఈ విధానాన్ని ఏఐటీయూసీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. ఇప్పటికే పౌరసరఫరా శాఖ నుంచి 5 వేల మంది కార్మికులకు పిఎఫ్ ఇచ్చారని తెలిపారు. నూతన విధానం కొనసాగితే కూలీలకు ఉపాధి లేకుండా కుటుంబాలు వీధిన పడే అవకాశం ఉందన్నారు. బఫర్ గౌడన్ నుంచి డీలర్‌కు నేరుగా సరఫరా చేసే పైలెట్ ప్రాజెక్టు విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కందుల శంకర్రావు, శ్రీను, అప్పన్న, సుబ్బారెడ్డి, పులి శీను, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

కామాక్షి కేర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాలు

విశాలాంధ్ర - చీరాల : కామాక్షి కేర్ హాస్పటల్ ఆధ్వర్యంలో చీరాల, పర్చూరు నియోజకవర్గలలో పలు ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా కిడ్నీ జనరల్,ఎముకల ఆపరేషన్లు చేస్తున్నామని శ్రీకామాక్షి కేర్ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవరాజు అన్నారు.ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ ప్రాసెసింగ్ కౌన్సిల్ ఆధ్వర్యంలో వాడరేవు పంచాయతీలోని ది గ్లోరి ప్రార్థన మందిరంలో శ్రీ కామాక్షి కేర్ హాస్పటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ తులసీరామ్ పాల్గొని జ్వరములు, షుగర్ ఇతర వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించి 95 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ ఫాస్టెస్ట్ కౌన్సిల్ ఏపీ ప్రెసిడెంట్ మనోహర్ మాట్లాడుతూ చీరాలలో మెరుగైన వైద్య సేవలు అందిస్తూ అనేకులకు ఆరోగ్య సంజీవినిగా శ్రీ కామాక్షికి హాస్పటల్ చేస్తున్న సేవలు ఎంతో గొప్పవని,గతంతో పోల్చుకుంటే మెరుగైన వైద్య సేవలు చీరాలలోనే శ్రీ కామాక్షి హాస్పిటల్ ద్వారా అందుతున్నాయని గుంటూరు వెళ్లే అవసరం లేకుండా చీరాలలో వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ది గ్లోరి ప్రార్థన మందిరం పాస్టర్ పట్టెం చక్రవర్తి, కసా మురళి,నంగు రాజశేఖర్ రెడ్డి,బుడుగు సతీష్, నాని పాల్గొన్నారు.

ఇద్రీష్ పాషాన్‌ను హతమార్చిన ఆర్ఎస్ఎస్ గూండాలను అరెస్టు చేయండి

- బాధిత కుటుంబానికి 50 లక్షల పరిహారం ప్రకటించాలి

విశాలాంధ్ర - మార్టూరు : కర్ణాటక రాష్ట్రం మాండ్య జిల్లా కనకాపూర్ తాలూకా సాతనూరు గ్రామ సమీపంలో పశువులను పెంచుతున్నారని ముగ్గురు పేద ముస్లింలపై దాడి చేసి ఇద్రీష్ పాషాన్ ను కరెంటు షాక్‌తో చంపిన సంఘ పరివార్ గూండాల చర్యను సిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్ తీవ్రంగా ఖండిస్తుందని కేంద్ర కమిటీ సభ్యులు మహ్మద్ బాషా తెలిపారు. ఒక ప్రకటనలో మాట్లాడుతూ పాషాన్ కుటుంబానికి తక్షణమే రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలని కర్ణాటక ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గో-సంరక్షణ పేరుతో మనుషులను చంపే ఆర్.ఎస్.ఎస్ గూండాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న బీజేపీ ప్రభుత్వ దుర్మార్గ పాలనను దేశంలోని ప్రతి పౌరుడు ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. దేశంలో గొడ్డు మాంసం ఎగుమతి వ్యాపారాన్ని కలిగి ఉన్న ఆర్ఎస్ఎస్ స్థానిక వ్యాపారాన్ని తమ ఆధీనంలోకి తెచ్చుకోవడానికి ఇలాంటి అనేక హత్యలను కొనసాగిస్తోందన్నారు. గో-సంరక్షణ అనేది సంఘ పరివార్ శిక్షణ పొందిన నాటకం అయితే సంఘ పరివార్ చట్టవిరుద్ధమైన చర్యలు, ముస్లింలపై జరుగుతున్న దాడులపై పోలీసు శాఖ ప్రేక్షక పాత్ర పోషిస్తుందన్నారు. అడుగడుగునా దళితులు, ముస్లింలు, మహిళలు ఈ కాషాయ ఫాసిస్టుల దాడులకు బలైపోతున్నారని తెలిపారు. ఈ దాడులకు, వ్యవసాయ వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా సంఘీభావంగా ఆత్మరక్షణ చర్యలు చేపట్టే కాలం ఎంతో దూరంలో లేదన్నారు.

14న యారంవారిపాలెంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : ఈ నెల 14వ తేదీన కర్లపాలెం మండలం యారంవారిపాలెం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేయనున్నట్లు అంటరానితన నిర్మూలన పోరాట సమితి వ్యవస్థాపకుడు డాక్టర్ జి.చార్వాక తెలిపారు. బాపట్ల అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం కరపత్రాలను విడుదల చేశారు. 14వ తేదీన కర్లపాలెం నుంచి ర్యాలీగా విగ్రహావిష్కరణ చేయనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే కోన రఘుపతి, టీడీపీ ఇంచార్జీ వేగేశన పాల్గొంటారని దళితులు, అంబేద్కర్‌వాదులు తప్పక హాజరు కావాలని చార్వాక పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జి.వందనం, శ్యామ్యూల్, మోహనరావు, సుబ్బారావు, గుదె రాజారావు ఉన్నారు.

యనమదలలో ఫ్యామిలీ డాక్టర్ ప్రారంభం

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని యానమదల గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామును యనమదల సర్పంచ్ రాయి పృథవీరాజ్ ప్రారంభం చేశారు. వైద్యాధికారిణి సిహెచ్ సుభాషిని మాట్లాడుతూ ప్రతి 2 వేల జనాభాకు ఒక విలేజ్ క్లినిక్ కేంద్రంగా ఫ్యామిలీ డాక్టర్ వైద్య విధానం అమలు ఉంటుందన్నారు. ప్రతి మండలానికి రెండు పీహెచ్‌సీలు, ప్రతి పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యులు ఉండేలా బృహత్తర వైద్య వ్యవ స్థను గ్రామ స్థాయిలో తీసుకొచ్చిందన్నారు. గ్రామ నాయకులు మక్కెన రాంబాబు, సచివాలయం సిబ్బంది, సిహెచ్ఓ తంగెళ్ల శివ ప్రసాద్, హెచ్ఈఓ వి.జె జయకుమార్, సూపర్వైజర్ షేక్ జానిబాషా, యన్ నాగేశ్వరరావు, యమ్ శ్రీనివాసరావు, డి.సునంద, శివనా గరాని, షేక్ షర్మిల పాల్గొన్నారు.

దళితులకు పెద్దన్న.. ఎమ్మెల్యే కోన

- వైసీపీ నాయకుడు చింతల రాజశేఖర్

విశాలాంధ్ర - బాపట్ల : ఎమ్మెల్యే కోన రఘుపతి బాపట్ల నియోజకవర్గంలో దళితులకు పెద్దన్నగా నిలిచారని వైసీపీ నాయకుడు చింతల రాజశేఖర్ తెలిపారు. బాపట్ల అంబేద్కర్ మార్గ్‌లోని రైల్వే స్టేషన్ వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వద్ద గురువారం వైసీపీ నేతలు మీడియా సమావేశం నిర్వహించారు. రాజశేఖర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కోన బాపట్ల లోక్‌సభ స్థానాన్ని ఎస్సీ రిజర్వ్ చేయటం వలన పక్కన ఉన్న పొన్నూరు నియోజకవర్గాన్ని గుంటూరులో కలిపారని నాడు జేడీ శీలం ఎంపీగా పోటీ చేసేందుకు ఎక్కడో ఉన్న సంతనూతలపాడును బాపట్లలో కలిపారనే ఉద్దేశ్యమే తప్ప మరోకటి లేదన్నారు. దళితులను కించపరచాలి తక్కువల చేయాలని ఆలోచన కోన రఘుపతికి ఎప్పుడూ ఉండదని బాపట్ల నియోజకవర్గంలో 50 శాతం పదవులు దళితులకే ఇచ్చారనే విషయం గుర్తించుకోవాలన్నారు. బాపట్ల జిల్లా ఏర్పడటానికి కాంగ్రెస్ పార్టీ కారణమని మాట్లాడని గంటా అంజిబాబు మాటలకు వివరణ ఇచ్చే క్రమంలో జరిగిన నియోజకవర్గాల విభజన మాత్రమే చెప్పారన్నారు. జిల్లా ఏర్పాటు వైసీపీ ప్రభుత్వంలో కోన రఘుపతి సాధించారన్నారు. జిల్లా కేంద్రానికి కావాల్సిన అన్నీ వనరులు, వసతులు కల్పించి అభివృద్ధే ఎజెండాగా పాలన చేస్తున్న ఎమ్మెల్యే కోనపై దళిత వ్యతిరేఖ ముద్ర వేయటం సమంజసం కాదని తెలిపారు. వైసీపీ నాయకుడు జోగి రాజా మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గం ఒక కులం మీదం రాజకీయాలు చేస్తున్నాయని వాటిని పటాపంచలు చేసి ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నీ కులాలకు ప్రధాన్యత ఇస్తూ సుపరిపాలన సాధిస్తున్నారన్నారు. వడ్డిముక్కల డేవిడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ రాజకీయాల్లో కీలక పదవులు పొందారంటే కోన రఘుపతి వల్లే సాధ్యమైందన్నారు. వైసీపీ నాయకులు కాగిత సుధీర్‌బాబు, గొర్రుముచ్చు పుష్పరాజ్యం, నన్నం వెంకటేశ్వర్లు, కత్తి సుంద రరావు, గోవతోటి విజయ్, దేవరపల్లి రవితేజ, చిక్కాల సాగర్, మార్పు బెనర్జీ, బొలి మేర అనీల్, అడె చందు, ఇనగలూరి మాల్యాద్రి తదితరులున్నారు.

శ్రీనివాసరావు కుటుంబానికి పల్లం పరామర్శ

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : బాపట్ల మండలం జమ్ములపాలెం గ్రామంలో బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి పంగులూరి శ్రీనివాసరావు తల్లి పంగులూరి వెంకాయమ్మ సంతాప సభ గురువారం జరిగింది. ఈ నేపధ్యంలో టీడీపీ బాపట్ల పార్లమెంటరీ మహిళా అధ్యక్షురాలు పల్లం సరోజినీ ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పల్లం జీవన్ తదితరులున్నారు.

మహిళ స్వాలంబనే వైసీపీ లక్ష్యం

విశాలాంధ్ర - చీరాల : మహిళల ఆర్థిక స్వాలంబనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని మహిళలను ఆర్థికంగా బలపరచేందుకు వైసీపీ ప్రభుత్వం పనిచేస్తుందని చీరాల శాసన సభ్యులు కరణం బలరామకృష్ణ మూర్తి అన్నారు. గురువారం చీరాల ఎన్ ఆర్పీ ఎం పాఠశాల ఆవరణలో ఆసరా కార్యక్రమం నిర్వహించారు. వైస్సార్సీపీ ఇంచార్జి కరణం వెంకటేష్ మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థ బలంగా ఉండాలంటే మహిళలు ఆర్థికంగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీని వాసరావు, వైస్ చైర్మన్ బోనిగల జైసన్ బాబు,మల్లి వైష్ణవి,నాదెండ్ల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు, ఆర్డీవో సరోజిని, తహసీల్దార్ జీవిగుంట ప్రభాకర్, మునిసిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **ABDUL AZIZ, S/o. MOHAMMED IBRAHIM,** R/o. D.No.4-122, Habibullah Street, Chandole Village, Pittalavanipalem Mandal, Bapatla District-522 311, Andhra Pradesh, have changed my name from **ABDUL AZIZ to ABDUL AZEEZ** Shall henceforth be known as **ABDUL AZEEZ** for all practical purposes.

గ్రామీణులకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు: ఎంపీ

విశాలాంధ్ర - నిజాంపట్నం : గ్రామీణ ప్రాంత ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించడమే ప్రభుత్వం లక్ష్యమని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు అన్నారు. మండలంలోని ముత్తుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన డా.వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌ను గురువారం ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో తొలిసారిగా గ్రామాల్లో కూడా పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్ వైఎస్సార్ విలేజ్ క్లినిక్ లను ప్రభుత్వం ఏర్పాటు చేసి ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని అమలకు శ్రీకారం చుట్టారని చెప్పారు.దీంతో గ్రామాల్లోని ప్రజలు చిన్నచిన్న వైద్య సేవల కోసం దూరంలో ఉండే వైద్యశాల లకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే ఉచితంగా ఓపీ సేవలు, వైద్య పరీక్షలు, మందులను అందజేస్తారని చెప్పారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు ఈ విలేజ్ క్లినిక్ లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కులం, మతం, పార్టీలకు అతీతంగా అరులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో సుపరిపాలన చేస్తున్నారని చెప్పారు.ముత్తుపల్లి గ్రామంను అన్ని విధాల అభివృద్ధి చెందుటకు గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నేను మంత్రిగా ఉన్నప్పుడు లిఫ్ట్ ఇరిగేషన్, సిసి రోడ్లు, గ్రామాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయడంలో ఎంతగానో కృషి చేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోపిదేవి హరినాథ్ బాబు, జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, సర్పంచ్ పిట్టు లక్ష్మి ఏడుకొండలు రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ పి.సురేష్, ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి, వైద్యురాలు రాజ్యలక్ష్మి, వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులు

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు పట్టణంలోని ఎస్‌బిఎస్ఆర్ఎం పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయిలో బహుమతులు కైవసం చేసుకున్నారు. అమరావతి జాతీయ ఒలంపియాడ్ పోటీలలో తెలుగు రాష్ట్రాలకు చెందిన దాదాపు 100 విద్యాసంస్థలు పాల్గొనగా కొమరోలుకు చెందిన ఎస్‌బిఎస్ఆర్ఎం పాఠశాల విద్యార్థులు సత్తా చాటి బహుమతులు గెలుచుకున్నారు. 8వ తరగతి చదువుతున్న శరణ్య రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన హ్యాండ్ రైటింగ్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలచి ప్రముఖుల చేత రూ.1,000 నగదు బహుమతి, షీల్డ్, సర్టిఫికెట్ అందుకున్నది. 3వ తరగతి చదువుతున్న రేనిత్‌రెడ్డి రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన హ్యాండ్ రైటింగ్ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచి ప్రముఖుల చేత షీల్డ్, సర్టిఫికెట్ అందుకున్నది. 9వ తరగతి చదువుతున్న షాబీరా బాను రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన డ్రాయింగ్ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచి ప్రముఖుల చేత షీల్డ్, సర్టిఫికెట్ అందుకున్నది.

బాపట్ల పురపాలక సంఘం

ఆసక్తి వ్యక్తికరణ కొరకు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం.109/సి/2023/ఇ1 తేది : 6-04-2023

బాపట్ల పురపాలక సంఘ పరిధిలో జరుగు వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి రూ.40.00లక్షలు పై బడిన పనులకు అనగా స్టామ్ వాటర్ డ్రెయినుల, వాటర్ సప్లయి పైపులైన్ నిర్మాణము, రోడ్ల నిర్మాణము మరియు భవనముల నిర్మాణములకు సంబంధించి అవసరమైన పనులకు సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డి.పి.ఆర్)లు తయారు చేయుటకు ఆథరైజ్డ్ సివిల్ వర్క్స్ కన్సల్టెన్సీ సర్వీసెస్ సంస్థల నుండి ఆసక్తి వ్యక్తీకరణసను కోరడమైనది. ఆసక్తి వ్యక్తీకరణ చేయు సంస్థవారు రూ.10,000/-లు (అక్షరాల పదివేల రూపాయలు మాత్రమే) బిడ్ సెక్యూరిటీ క్రింద పురపాలక సంఘ ట్రేజరీ నందు చెల్లించవలసియుండును. ఇతర వివరముల కొరకు కార్యాలయము పనిచేయు వేళలలో సంబంధిత విభాగము నందు అడిగి తెలుసుకొనగలరు.

పనుల సంఖ్య : 1

1.	ఇ.ఓ.ఐ. ప్రారంభ తేది	06-4-2023 ఉదయం 10.30 గం.లకు
2.	ఇ.ఓ.ఐ. ముగింపు తేది మరియు సమయము	12-04-2023 మధ్యాహ్నం 3.00గం.లకు
3.	ఇ.ఓ.ఐ. తెరుచు తేది మరియు సమయము	12-4-2023 సాయంత్రం 4.30గం॥లకు

కమిషనరు

బాపట్ల పురపాలక సంఘం